నగర సుందరీకరణే లక్ష్యం

- మౌలిక సదుపాయాలకు పెద్ద పీట
- నేటి నుంచి ప్రతి డివిజన్‌లో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తా
- అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా

నిజామాబాద్‌నాగారం: నగరంలో మొదట మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేశానని, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ల లాంటివని, నగర సుందరీకరణనే తన లక్ష్యమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా అన్నారు. నేటి నంఉచి ప్రతి డివిజన్‌లో పర్యటించి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. బుధవారం నగరంలోని 39వ డివిజన్‌లో పర్యటించారు. రూ.కోటితో నిర్మిస్తున్న డ్రైనేజీ, బీటీ, సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. నగరంలోని హరిత ప్రగతికి అవార్డులు వచ్చాయన్నారు. 9 ఏళ్లలో ఊహించని విధంగా నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఎక్కడ చూసినా పచ్చని చెట్లు, విశాలమైన రోడ్లు, ఇంద్ర ధనస్సు తలపించే లైట్లతో నిజామాబాద్ నగరం ముస్తాబైందన్నారు. నగరీకరణకు అనుగుణంగా నగర ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. నిజామాబాద్ నగరంలోని ప్రతి డివిజన్‌కు రూ. కోటితో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూ కిరణ్, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నిచెంగు లతాకృష్ణ, నాయకులు సుజిత్ సింగ్ ఠాకూర్, సత్య ప్రకాశ్, పూజిత ప్రవీణ్ గౌడ్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


39వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బిగాల గణేశ్

గాయత్రి నగర్‌లో రోడ్లు నిర్మించాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న గాయత్రి నగర్‌వాసులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గాయత్రి నగర్‌లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని కొత్తగా బీటీ, సీసీ రోడ్లు నిర్మించాలని ఎమ్మెల్యే బిగాల గణేశ్‌కు కాలనీవాసులు బుధవారం విన్నవించారు. ముఖ్యంగా రోడ్ నంబర్ 8, 9, 10, 11లల్లో అధ్వాన్నంగా ఉన్నాయని తెలిపారు. త్వరలోనే రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. కాలనీవాసులు కోట నగేష్, బాస సుశీల్, మంజునాథ్,విష్ణు,సత్యం,నరేందర్,జ్ఞానేశ్వర్, స్వామి,ధర్మ, రవి,సాయి,అరుణ్ పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల సమ్మె నోటీసు


సమ్మె నోటీసు అందజేస్తున్న ఎండీఎం కార్మికులు


మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

డిచ్‌పల్లి: మధ్యాహ్న భోజన(ఎండీఎం) పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) డిచ్‌పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల విద్యాధికారికి టోకెన్ సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ మండల అధ్యక్షులు హరిత, నాయకురాలు ఈశ్వరీలు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎండీఎం కార్మికులకు రూ.3 వేలు వేతనాన్ని పెంచుతూ సర్క్యులర్ విడుదల చేసినా ఇప్పటికీ చెల్లించలేదన్నారు. గత 8 నెలల నుంచి భోజన బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 10, 11, 12వ తేదీలలో వంట బంద్ చేసి రాష్ట్రవ్యాప్తంగా టోకెన్ సమ్మెను నిర్వహిస్తున్నామని తెలిపారు. నాయకులు సురేందర్ రెడ్డి, మల్యాల గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

ఖలీల్‌వాడి: జీపీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తెన్న, సుధాకర్‌లు పేర్కొన్నారు. నగరంలోని కోటగల్లి శ్రామిక భవన్‌లో మాట్లాడారు. కార్మికులకు జీవో- 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న, జిల్లా నాయకులు లింగం పాల్గొన్నారు.

క్లుప్తంగా

అటెండర్లను నియమించండి



ఖలీల్‌వాడి: ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లను నియమించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని కుమార్ గల్లీ ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మాట్లాడుతూ విద్యార్థులకు సరైన భోజనం అందించాలన్నారు. పాఠశాలలో అటెండర్ లేకపోవటం మూలంగా విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పారిశుధ్యం లోపించిందని, దోమలతో విద్యార్థులు రోగాల బారిన పడే అవకాశముందని, అటెండర్‌లను వెంటనే నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే మధ్యాహ్న భోజన నిర్వాహకులకు చెల్లించాల్సిన పెండింగ్ నాయకులు రంజిత్ కుమార్, గంగాధర్, సురేష్, రాధాకుమార్ పాల్గొన్నారు

బదిలీ చేస్తామనడంపై హర్షం

నిజామాబాద్‌అర్బన్: మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలకు ప్రభుత్వం స్పందించడంపై సంబంధిత పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు నగరంలోని పీఆర్టీయూ సంఘం కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. బదిలీల కోసం పీఆర్‌టీయూ కొన్ని రోజులుగా ప్రభుత్వాన్ని విన్నవిస్తూ వచ్చిందని, వెంటనే వారు బదిలీలకు అంగీకారం తెలిపారని అన్నారు. త్వరలోనే బదిలీలకు సంబంధించిన ఆదేశాలు వస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరాజు, రాష్ట్ర బాధ్యులు నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివకష్ణ, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

మంత్రి వేములను కలిసిన టీఎన్‌జీవో నాయకులు



సుభాష్‌నగర్: మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని ఉమ్మడి జిల్లా టీఎన్‌జీవో నాయకులు బుధవారం వేల్పూర్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లా ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఇందుకు టీఎన్‌జీవో పక్షాన ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నిజామాబాద్, కామారెడ్డి టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్, నరాల వెంకట్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సాయిలు, సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ చైర్మన్‌కు సత్కారం



నిజామాబాద్‌నాగారం: జెడ్పీ చైర్మన్‌గా దాదన్నగారి విఠల్‌రావు బాధ్యతలు చేపట్టి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జెడ్పీలో ఉద్యోగులు, బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. నాలుగేళ్లలో రూ. 25.58 కోట్లతో 15వ ఆర్థిక సంఘం, జెడ్పీ సాధారణ నిధులు, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అలాగే దీన్‌దయాల్ అవార్డు క్రింద జిల్లా రూ. 50 లక్షలు రావడంతో జెడ్పీ కార్యాలయ ఆవరణలో 15 గదులతో షాపింగ్ కాంప్లెక్సు నిర్మించినట్లు తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీ చైర్మన్‌ను ప్రత్యేకంగా సత్కరించారు. అలాగే జెడ్పీ సీఈవోగా బాధ్యతలు స్వీకరించి గోవింద్‌నాయక్ నాలుగేళ్లు అయిన సందర్భంగా ఆయనను కూడా సత్కరించారు. డిప్యూటీ సీఈవో వరదరాజన్, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఫీజులను నియంత్రించాలి

బోధన్: కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక ఫీజు వసూళ్లను నియంత్రించాలని కోరుతూ బుధవారం పట్టణ కేంద్రంలోని ఆర్డీవో ఆఫీసులో ఏవో ముంతాజుద్దీన్‌కు ఏఐఎస్‌బీ నాయకులు వినతి పత్రం అందించారు. విద్యా హక్కు చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచర్ల పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

డివిజన్‌కొక బస్తీ దవాఖానా జాడేదీ..?

- బీజేపీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో డివిజన్‌కు ఒక బస్తీ దవాఖానా ఏర్పాటు చేస్తామని హామీనిచ్చి.. పత్తా లేకుండా పోయారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. బుధవారం నగరంలోని 41వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ బూర్గుల ఇందిర ఆధ్వర్యంలో గడపగడపకూ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసీఆర్.. నిజామాబాద్ అర్బన్‌లో బిగాల మోసపూరిత మాటలతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. డివిజన్‌కు ఒక బస్తీ దవఖాన.. నియోజక వర్గానికి ఒక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి అని అబద్ధాలు చెప్పి కాలయాపన చేస్తున్నారన్నారు. 9 ఏళ్లల్లో మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవానికి నోచుకోకపోవడం ఎమ్మెల్యే పనితీరుకు అద్దం పడుతోందన్నారు. సమస్యలు వింటే రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అన్న సందేహం కలుగుతోందని ఎద్దేవాచేశారు. రాష్ట్రంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, ఎర్రం సుధీర్, వినోద్‌రెడ్డి, ప్రభాకర్, కిషన్, ఆనంద్, అంతరెడ్డి హరీష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర పథకాలను వివరిస్తున్న ధన్‌పాల్

సివిల్ సప్లయ్ కార్పొరేషన్ నుంచి జీతాలు చెల్లించాలి


డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సుభాష్‌నగర్: సివిల్ సప్లయ్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు రద్దు చేసి కార్పొరేషన్ నుంచి నేరుగా జీతాలు ఇవ్వాలని, గ్రేడ్-3 కింద, అటెండర్లకు క్లాస్-4 కింద జీతాలు ఇవ్వాలని ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నరేందర్ డిమాండ్ చేశారు. ఈమేరకు పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జగదీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూ.. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ నేరుగా కార్పొరేషన్ ద్వారానే జమ చేయాలన్నారు. ఎంప్లాయ్ ఐడీ కార్డు, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆరోగ్య, జీవిత బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన మెటర్నిటీ సెలవులు ఇవ్వాలని కోరారు. ఉపాధ్యక్షుడు భూషణ్, కార్యదర్శి సంతోష్, నాయకులు పవన్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బోధన పద్ధతులపై అధ్యాపకులకు శిక్షణ

నిజామాబాద్‌అర్బన్: బోధన పద్ధతులలో వినూత్న పోకడలపై అధ్యాపకులకు బుధవారం గిరిరాజ్ కళాశాలలో ఇన్నోవేటివ్ పెడగావి అండ్ ఆల్టర్నేటివ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కో-ఆర్డినేటర్ రామకృష్ణ యలమంచిలి మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా బోధన పద్ధతులను ఏ విధంగా మలుచుకోవచ్చో వివరించారు. ఆయా సబ్జెక్టులకు సంబంధించి బోధన ఎలా చేపట్టాలి విద్యార్థులకు అర్థమయ్యేలా ఎలా వివరించాలి అనే అంశాల గురించి తెలిపారు. అనంతరం శిక్షణకు హాజరైన అధ్యాపకులకు సర్టిఫికెట్లు అందజేశారు. గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి,సమన్వయకర్తలు ఆడెప్ప, అబ్దుల్ రఫీ. భరత్ రాజ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శిక్షణ కో-ఆర్డినేటర్ రామకృష్ణ

లీజు అగ్రిమెంట్ ముగిసిన భూములు తిరిగివ్వాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): కాళేశ్వరం ప్రాజెక్ట్ 21వ ప్యాకేజీ కొండెం చెరువు పనుల వద్ద లీజుకు తీసుకున్న భూముల అగ్రిమెంట్ ముగిసి నెలరోజులు గడిచినా ఖాళీ చేయడం లేదని, వెంటనే తిరిగి ఇవ్వాలని గ్రామాభివృద్ధి కమిటీ, గ్రామపంచాయతీ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం నవయుగ ప్రాజెక్ట్ మేనేజర్‌కు జీపీ తీర్మానం కాపీని అందజేశారు. ఈసందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. భూములు తిరిగి ఇవ్వకుండా ప్రాజెక్ట్ మేనేజర్ మొండిగా వ్యవహరిస్తున్నారని, పది రోజుల్లోగా భూములు ఖాళీ చేసి రైతులకు అప్పగించాలని, లేకుంటే ఆ భూమిలో ఉన్న మెటీరియల్‌ను గ్రామాభివృద్ధి కమిటీ స్వాధీనం చేసుకుని, భూమి రైతులకు అప్పగిస్తుందని తెలిపారు.


వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ప్రభుత్వ హామీలపై ఎమ్మెల్యేను ప్రశ్నిస్తూ ఫ్లెక్సీలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్‌పూర్‌లో ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తూ బుధవారం కాంగ్రెస్ నాయకులు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం కలకలం రేపింది. ప్రభుత్వ పాఠశాల చౌరస్తా వద్ద ఫ్లెక్సీ వెలవడంతో గ్రామంలో చర్చనీయాంశమైంది. ఇటీవల బాడ్సిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఇటీవల కాలంలో జిల్లాలో ఫ్లెక్సీల ఉద్యమం కొనసాగుతుంది. తాజాగా సిర్‌పూర్‌లో వెలిసిన ఫ్లెక్సీతో స్థానిక బీఆర్ఎస్ నాయకులు కంగుతిన్నారు. హామీలు పరిష్కరించకుంటే గ్రామంలోకి రావొద్దని నాయకులు పేర్కొంటున్నారు.

నర్సారెడ్డికి ఘనస్వాగతం



ఇందల్వాయి: ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన అరికెల నర్సారెడ్డికి ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద బుధవారం కాంగ్రెస్ ఇందల్వాయి మండలాధ్యక్షుడు నవీన్‌గౌడ్ స్వాగతం పలికి ఘనంగా శాలువ, పూల మాలలతో సన్మానించారు.

ఇందల్‌వాయికి తరలిన కాంగ్రెస్ నాయకులు

సిరికొండ: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరి తొలి సారిగా జిల్లాకు వస్తున్న అరికెల నర్సారెడ్డికి స్వాగతం పలకడానికి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఇందల్‌వాయి టోల్ ప్లాజా వద్ద అరికెల నర్సారెడ్డికి స్వాగతం పలికారు. పార్టీ నాయకులు బండారి నరేష్, వంచ భాస్కర్ రెడ్డి, గంగారెడ్డి, భాస్కర్, నవీన్‌రెడ్డి, వినోద్ తదితరులు వెళ్లారు.

అంగన్‌వాడి టీచర్లకు ప్రాజెక్ట్‌పై సమావేశం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి 7వ అంతస్తులో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ అర్బన్ ప్రాజెక్ట్‌పై అంగన్‌వాడీ టీచర్లకు ప్రాజెక్ట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా సంక్షేమా అధికారిణి రసూల్ బీ హాజరై ప్రాజెక్టుపై అంగన్‌వాడీ టీచర్లకు వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి సీడీపీవో నందిని, నిజామాబాద్ అర్బన్ సూపర్‌వైజర్లు పోషక్ అభియాన్, ఐటీ జిల్లా కో-ఆర్డినేటర్లు, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, సఖీ సిబ్బంది పాల్గొన్నారు.

పోడు రైతులు ఆందోళన చెందొద్దు

- టీపీసీసీ ప్రధానకార్యదర్శి కె నగేశ్ రెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): బీఆర్ఎస్ ప్రభుత్వం పోడు భూమి, అటవీ హక్కు పట్టాలు ఇవ్వలేదని గిరిజన రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పట్టాలు ఇస్తామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కె నగేశ్‌రెడ్డి భరోసానిచ్చారు. బుధవారం అమ్రాబాద్‌లో పోడు పట్టాలు రాని రైతుల భూములను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నగేశ్‌రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న వారికే పట్టాలు ఇవ్వడం సరికాదన్నారు. వెంటనే అర్హులైన వారందరికీ ఇవ్వాలని, లేకుంటే గిరిజనులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అమ్రాబాద్, బైరాపూర్‌లో ముంపు సాకు పేరుతో పట్టాలు ఇవ్వకపోవడం సరికాదని, ఇప్పటికే ఆయా గ్రామాల యువతులు, యువకులు పెళ్లిళ్లు కాక మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కట్నకానుకల కింద డబ్బులు ఇవ్వాలంటే భూములు అమ్ముడుపోవడం లేదని, వారి బాధలు వర్ణనాతీతమన్నారు. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కెతావత్ యాదగిరి, సీనియర్ నాయకులు బున్నె రవి, సాయికుమార్, వెంకట్రాం, ముత్యంరెడ్డి, తదితరులున్నారు.


పోడు భూమిని పరిశీలిస్తున్న నగేశ్ రెడ్డి

పోడుభూమి పట్టాలు ఇవ్వాలని ధర్నా

సుభాష్‌నగర్: నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం పోడు భూమి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వర్ని మండలంలోని సత్యనారాయణపురం జీపీ పరిధిలోగల సేవాలాల్ తండా గిరిజనులు కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తండాలో 50 మంది కుటుంబాలు వ్యవసాయ భూమి లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే వీరందరికీ పోడు భూమి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ ఏవోకు వినతి పత్రం అందజేశారు.


ధర్నా చేస్తున్న సేవాలాల్ తండా గిరిజనులు

హెల్త్ క్యాంప్ విజయవంతం


జర్నలిస్టులను పరీక్షిస్తున్న డాక్టర్ కట్టా నర్సింహ

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో మనోరమ ఆస్పత్రి సౌజన్యంతో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతమైంది. సుమారు 130 మంది జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలు వినియోగించుకున్నారు. మనోరమ ఆస్పత్రికి చెందిన న్యూరో సర్జన్ డాక్టర్ కట్టా నరసింహ నేతృత్వంలో 10 మంది న్యూరో, కార్డియాక్, ఆర్థోపెడిక్ విభాగాల వైద్య నిపుణులు ఈ శిబిరంలో పాల్గొని జర్నలిస్టులకు వైద్య సేవలు అందించారు. డాక్టర్ జమాల్‌పూర్ రాజశేఖర్ దంత పరీక్షలు చేశారు. షుగర్, బీపీతో పాటు ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. వైద్య సిబ్బందిని ప్రెస్ క్లబ్ కార్యవర్గం సన్మానించి, కృతజ్ఞతలు తెలిపింది. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బైర శేఖర్, ప్రధాన కార్యదర్శి చొక్కం రాజలింగం, కార్యవర్గ సభ్యులు జర్నలిస్టులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ ర్యాంకర్ సన్మానం



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర స్థాయిలో 288 ర్యాంక్ సాధించి ఎంబీబీఎస్ సీట్ సాధించిన నిజామాబాద్‌కు చెందిన మహతిను ఐఎంఏ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఖలీల్‌వాడిలో సన్మానించారు. తల్లిదండ్రులు డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ శిరీషాల ప్రోత్సాహం, తాను ఇష్టపడి చదవటం వల్లే తనకు ర్యాంక్ వచ్చిందని మహతి తెలిపారు. ఐఎంఏ కార్యదర్శి జలగం తిరుపతి రావు, వైద్యులు నాగమోహన్, భూమారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అరవింద్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దినేష్, ఆనంద్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

జెండా బాలాజీ ఆలయ హుండీ లెక్కింపు

నిజామాబాద్ సిటీ: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో బుధవారం హుండీ లెక్కించారు. దేవాదాయశాఖ పరిశీలకులు కమల, ఆలయ కార్య నిర్వహణాధికారి గింజుపల్లి వేణు, ఆలయ కమిటీ చైర్మన్ జాలిగాం గోపాల్ ఆధ్వర్యంలో హుండీ తెరిచారు. రూ. 90, 531ల ఆదాయం వచ్చింది. ఆలయ కమిటీ డైరెక్టర్ నర్సింగ్‌రావు, అర్చకుడు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోండి

నిజామాబాద్‌అర్బన్: ఆర్మూర్‌లోని క్షత్రియ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ ఏడీకి ఫిర్యాదు చేశారు. జిల్లా నగర అధ్యక్షుడు అఖిల్ మాట్లాడుతూ.. పాఠశాలకు చెందిన స్కూల్ బస్సు విద్యార్థులతో వస్తుండగా వేల్పూర్ మండలంలో జాతీయ రహదారిపై బస్ టైర్ బ్లాస్ట్ అయింది. ఈ ఘటన జరిగినప్పుడు పాఠశాల బస్సులో పరిమితికి మించి విద్యార్థులు ఉన్నారు. పాఠశాల బస్సుకి ఫిట్‌నెస్ ఉన్నది లేనిది విచారణ జరిపించాలన్నారు. లేని యెడల పాఠశాల గుర్తింపు రద్దు చేయాలన్నారు. ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఖలీల్‌వాడి: జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆర్మూర్ మండలం అమ్దాపూర్ గ్రామానికి చెందిన కచకాయల పెద్ద నర్సయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఆయనకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పీసీసీ ఉపాధ్యక్షులు తాహేర్ బిన్ హందాన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

ఖలీల్‌వాడి: పెరిగిన కమర్షియల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని తెలుగుదేశం నిజామాబాద్ అర్బన్ కన్వీనర్ కొయేడి నర్సింలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. జీవనోపాధికి చిన్న హోటల్స్ నిర్వాహకులు, చిన్న మొత్తంలో పని చేసుకునే వారికి అవసరమైన కమర్షియల్ గ్యాస్ ధర పెంచడం సరైనది కాదన్నారు. నేతలు రెంజర్ల సురేష్, సత్యనారాయణ, లవంగా రాజు, రఫిక్ పాల్గొన్నారు.

నేటి నుంచి జీపీ కార్మికుల నిరవధిక సమ్మె

డిచ్‌పల్లి: జీపీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేటి(గురువారం) నుంచి చేపట్టనున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం నడిపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు.

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులు, సిబ్బంది పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తుందని విమర్శించారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు మురళి, కిషన్, అశోక్, రాజేందర్, సంతోష్, శ్యాంసన్, బాబా, రవి, రమేశ్ పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,600	వెండి (కిలో)	73,800
22 క్యారెట్స్	55,888		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్డ్	240
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	గాజరుగడ్డ	35	70
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	80	120
జీరకాయ	50	70	దోసకాయ	30	60
దొండకాయ	35	50	ఆలుగడ్డ	20	40
జీర్నిసుకాయ	120	150	గోబిగడ్డ	15	30
కాకరకాయ	50	70	గోబిపువ్వు	40	60
వంకాయ	20	40	బీట్‌రూట్	50	70
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	35	70
కొత్తిమీర	80	110	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	60	90
క్యాప్సికం	50	70			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఎస్‌పీవై(తెలుగు) -1.30,7.30, 10.30
స్క్రీన్-2	ఇన్‌సిడస్ -11.00, 1.40,10.40 ఈ నగరానికి ఏమైంది-7.3
స్క్రీన్-3	సామజవరగమన(తెలుగు) -11.00 1.30,4.35,7.40, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఈ నగరానికి ఏమైంది(తెలుగు) 12.45 ఎస్‌పీవై(తెలుగు) - 3.45,10.25 ఆదిపురుష్(తెలుగు)3డీ - 6.40
స్క్రీన్-2	ఇన్‌సిడస్(తెలుగు)-12.40,3.10 ఇన్‌సిడస్-5.40, 8.10,10.40
స్క్రీన్-3	సామజవరగమన(తెలుగు)-1.10,7.10 మాయపేటిక(తెలుగు)-4.10 నారాయణ అండ్ కం(తెలుగు)-10.10
స్క్రీన్-4	ఇండియానా జోన్స్(తెలుగు) - 12.20 ఇండియానా జోన్స్(ఇంగ్లీష్) -3.40 ఈ నగరానికి ఏమైంది-(తెలుగు) -7.00 ఎస్‌పీవై(తెలుగు)- 10.00
దేవి	ఎస్‌పీవై(తెలుగు)
నటరాజ్	సామజవరగమన
లలితామహల్	తొలిప్రేమ -11.15 ,2.15 ఈ నగరానికి ఏమైంది - 6.15 , 9.15
విజయ్	ఆది పురుష్ (తెలుగు)